క్లుప్తంగా

మంత్రిని కలిసిన మున్నూరుకాపు నూతన కార్యవర్గం



చిత్రపటం బహూకరిస్తున్న సభ్యులు

ధర్మపురి: మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం మంగళవారం రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేశ్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు కరీంనగర్ క్యాంపు కార్యాలయానికి వెళ్లి ధర్మపురి శ్రీలక్ష్మీ నృసింహస్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం మంత్రి నూతన కార్యవర్గాన్ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బండారు లక్ష్మణ్, కాశెట్టి రాంబాబు, సోమిశెట్టి శివసాయి, మహేశ్ తదితరులున్నారు.

ప్రొసీడింగ్ అందజేత

గొల్లపల్లి: మండల ఫొటో గ్రాఫర్స్, వీడియో మిక్సింగ్ సంఘం అసోసియేషన్ భవనానికి మంజూరైన ప్రొసీడింగ్ కాపీని మంగళవారం మంత్రి కొప్పుల ఈశ్వర్ కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నక్క శంకర్,వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, ఫొటో వీడియో మిక్సింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

కథలాపూర్: మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను మంగళవారం దహనం చేశారు. ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీపై అనుచిత వాఖ్యలు చేసిన మంత్రి కేటీఆర్ తీరుపై కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడే అర్హత మంత్రి కేటీఆర్‌కు లేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.డీ అజీమ్, నాయకులు ఎగ్యారపు శ్రీహరి, మార్క రాజేశం, కృష్ణమచారీ, పంబాల శంకర్ పాల్గొన్నారు.

ఉచిత నేత్రవైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న నేత్ర వైద్య నిపుణులు

రాయికల్: మండలంలోని ఇటిక్యాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. కరీంనగర్ రేకుర్తి కంటి వైద్య నిపుణులు డాక్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో సుమారు 200 మందికి నేత్రవైద్య పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సామల్ల లావణ్య, ఉపసర్పంచ్ చంద్రశేఖర్, సింగిల్ విండో చైర్మన్ మహిపతిరెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కొమ్ముల ఆదిరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

వర్షంలోనూ కార్మికుల సమ్మె




రాయికల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

రాయికల్: తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి 13వ రోజుకు చేరింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కార్మికులు గొడుగులు పట్టుకుని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రాజేందర్, మహిపాల్, శంకర్, శ్రీను, రమేశ్‌నాయక్, జలేందర్, తిరుపతి, భూమయ్య, అంజి, రాజేందర్, లక్ష్మణ్, రాజం, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన ఎన్పీడీసీఎల్ ఎస్ఈ

జగిత్యాలజోన్: జిల్లాకు నూతనంగా వచ్చిన అడిషనల్ కలెక్టర్ దివాకర్‌ను ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సత్యనారాయణ మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో విద్యుత్ పంపిణీ పరిస్థితిపై చర్చించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో డీఈలు రాజిరెడ్డి, గంగారాం, ఏడీఈ వెంకటేశ్వర్లు ఉన్నారు.



శిథిలావస్థకు చేరిన పెగడపల్లి ఒకటో అంగన్‌వాడీ కేంద్రం



వర్షానికి ఉరుస్తున్న అంగన్‌వాడీ కేంద్రం

శిథిలావస్థలో అంగన్‌వాడీ భవనం

పెగడపల్లి: మండల కేంద్రంలోని పాఠశాల ఆవరణలో ఉన్న ఒకటో నెంబర్ అంగన్‌వాడీ భవనం ప్రమాదకరంగా మారింది. ఏళ్ల క్రితం నిర్మించిన ఈ భవనానికి మరమ్మతులు లేక శిథిలావస్థకు చేరింది. శిథిలమైన భవనంలో సిబ్బంది భయంభయంగా కేంద్రం కొనసాగిస్తున్నారు. కేంద్రంలో చిన్న పిల్లలు ఉండడంతో భయపడుతున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో భవన పైకప్పు నుంచి గదిలోకి నీరుచేరి కేంద్రంలోని సామగ్రి తడిసి పోయింది. భవనాన్ని మరమ్మతు చేయాలని అధికారులను కోరుతున్నా ఫలితం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి శిథిలమైన అంగన్‌వాడీ భవనం తొలగించి నూతన భవనం నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

రాకపోకలకు తిప్పలు



కథలాపూర్: మండలంలో వర్షాలు కురిసి వరదకాలువ వంతెనల వద్ద నీరు నిలిచిపోతోంది. దీంతో రాకపోకలకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని కథలాపూర్, పెగ్గెర్ల, దుంపేట గ్రామాల శివారులో వరదకాలువ వంతెనలున్నాయి. వంతెనల వద్ద వర్షపునీరు కిందకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన రంధ్రాలు మట్టి, చెత్తతో మూసుకుపోవడంతో ఈ పరిస్థితి నెలకొంటుందని ప్రజలు తెలిపారు. వర్షపునీరు నిలిచి వంతెనపై మట్టి పేరుకుపోవడంతో బురదమయ్యాయి. వంతెనల వద్ద పేరుకుపోయిన మట్టి, ఇసుకలో బైకులు, ఆటోలు దిగబడి కదలలేని పరిస్థితులున్నాయని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి వరదకాలువ వంతెనల వద్ద వర్షపు నీరు నిలిచిపోకుండా నీరు పోయే విధంగా మరమ్మతులు చేపట్టాలని మండలవాసులు కోరుతున్నారు.

కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్
- రైతులు,జెడ్పీ చైర్‌పర్సన్‌తో కలిసి నిరసన



కల్లెడ రైతువేదిక వద్ద రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే, జెడ్పీచైర్‌పర్సన్

జగిత్యాలరూరల్: కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక పార్టీ అని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విద్యుత్ సరఫరాపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కల్లెడ రైతువేదికలో రైతులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ ఒక రైతుగా రైతులకు రైతుబంధు, రైతుబీమాతో పాటు, సకాలంలో ఎరువులు అందుబాటులో ఉంచి రైతాంగాన్ని ఆదుకున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు ఎరువుల కోసం క్యూ కట్టేవారని, ప్రస్తుతం గ్రామగ్రామాన సహకార సంఘాల ఆధ్వర్యంలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ సాగునీటి రంగానికి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సందీప్‌రావు,రైతుబంధు కన్వీనర్ నక్కల రవీందర్‌రెడ్డి, సర్పంచులు తిరుపతి, రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ సురేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నీటిని వృథా చేయకూడదు

జగిత్యాల: నీటిని వృథా చేయకూడదని, నీరు ఎంతో ముఖ్యమైనదని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నీటి వినియోగం, పారిశుధ్య, పరిశుభ్రత అంశాలపై ఏపీ మాస్, మెప్మా సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొన్ని మాట్లాడారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీ మాస్ సంస్థ నుంచి రుణాలు సైతం ఇప్పిస్తామన్నారు. అనంతరం నీటి వినియోగంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ రాజేశ్వర్, శ్రీనివాస్‌గౌడ్, మెప్మా డీఎంసీ సునీత, టీఎంసీ రజిత పాల్గొన్నారు.

ప్రజలతో మమేకమవ్వడానికే 'మీరు నేను'

సారంగాపూర్: 'మీరునేను' తో ప్రజలతో మరింత మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకోవడానికి అవకాశం దొరికిందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం బీర్‌పూర్ మండలం రేకులపల్లిలో ఉదయం పర్యటించారు. సోమవారం రాత్రి పల్లెనిద్రలో భాగంగా తాళ్ళధర్మారం గ్రామంలో బస చేసిన తెల్లవారి మంగళవారం రేకులపల్లిలో విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో గ్రామాలు అభివృద్ధి సాధించాయన్నారు. ఉమ్మడి జిల్లా కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, నాయకులు కొల్ముల రమణ,ముక్క శంకర్, సర్పంచులు ఎలగందుల లక్ష్మి, నల్ల మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీ నారపాక రమ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారపాక రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రొసీడింగ్ అందజేత



ప్రొసీడింగ్ అందిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

మల్యాల: మండలంలోని ఒబులాపూర్‌లో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.4 లక్షల విలువైన ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రవిశంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఒబులాపూర్ సర్పంచ్ పొన్నం సరోజన, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ రాంలింగారెడ్డి, నాయకులు మల్లారెడ్డి, నగేశ్, రమేశ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

మల్యాల: తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ మండల కేంద్రంలో దీక్ష చేపట్టిన మండల పారిశుధ్య కార్మికులు మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తమవంతు పాత్ర పోషించామని, ఉద్యోగ భద్రత కల్పించి, పే స్కేలు వర్తింపజేయాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి, ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు.

బీఆర్ఎస్‌తోనే ఉచిత విద్యుత్ సాధ్యం



మాట్లాడుతున్న సంజయ్ కుమార్

మెట్‌పల్లి/మల్లాపూర్: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సాధ్యమవుతుందని ఆ పార్టీ నాయకులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మెట్‌పల్లి మండలం మెట్లచిట్టాపూర్, మల్లాపూర్ లోని రైతు వేదికల్లో మంగళవారం నిర్వహించిన రైతు సదస్సుల్లో పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఎన్నో రైతు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. అడగకున్న వరాలు ఇచ్చే దేవుడు సీఎం కేసీఆర్ అన్నారు. ప్రతి రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెప్పడం సిగ్గుచేటన్నారు. ఆ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఇబ్బందులు తప్పవన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మారు సాయిరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటీ వెంకట్రావ్, సింగిల్ విండో చైర్మన్ నవీన్‌రెడ్డి, జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ కాటిపెల్లి సరోజన, రైతుబంధు కమిటీ జిల్లా సభ్యుడు దేవ మల్లయ్య, మండల అధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఏనుగు రాంరెడ్డి, సర్పంచులు,ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లివ్వాలి



వినతిపత్రం అందిస్తున్న బీఎస్ఎస్ నాయకులు

జగిత్యాల: అర్హులైన వారందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని భారత్ సురక్ష సమితి నాయకులు అన్నారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నూకపల్లిలో నిరుపేదల కోసం నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తోందని, 9 ఏళ్లుగా లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారన్నారు. అధికారులు సర్వే చేయడమే తప్ప చేసేదేమీలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటివరకూ కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం లేదని, ఇప్పటికై నా ప్రభుత్వం స్పందించి రేషన్‌కార్డులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏసీఎస్ రాజు, కాశీనాథం, గంగాధర్, పులి శ్రీధర్, నగేశ్, దేవరాజం, దుబ్బరాజం, భూమయ్య, గంగారాం పాల్గొన్నారు.

గుంతలో దిగబడిన యూరియా లారీ



రోడ్డు పక్కన దిగబడిన లారీ

జగిత్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని కరీంనగర్ రోడ్ లోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో మంగళవారం ఉదయం యూరియా లారీ రహదారి పక్కనున్న గుంతలో దిగబడింది. దీంతో కరీంనగర్, జగిత్యాల రహదారిపై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. వెంటనే ట్రాఫిక్ పోలీసులు స్పందించి గుంతలో దిగబడిన లారీని క్రేన్ సహాయంతో తొలగించి రాకపోకలు పునరుద్ధరించారు.

మినీ గురుకుల ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



మల్లాపూర్‌లో ధర్నా చేస్తున్న ఉద్యోగులు

మల్లాపూర్: గిరిజన మినీ గురుకుల బాలికల పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మినీగురుకుల పాఠశాలల్లో 24 ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పట్టించుకోకపోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. జీవో నెం.41 ప్రకారం ఉపాధ్యాయులకు రూ.31,040, సిబ్బందికి రూ.22,750ల వేతనాలను పెంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో అకౌంటెంట్ నవిత చంటి బిడ్డతో పాల్గొనడంతో చూపరులను ఆలోచింప జేసింది. కార్యక్రమంలో గిరిజన మినిగురుకుల పాఠశాల కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సునిత, సుమలత, శ్రీలత, అరుణ, వనిత, నవిత, జ్యోతి, మల్కుబాయి, తిరుపత్మ, సుగుణ, రజిత, విజయ తదితరులు పాల్గొన్నారు.

రాయికల్: ఒడ్డెలింగాపూర్ మినీ గురుకులంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కవిత మాట్లాడుతూ 30 శాతం పీఆర్సీ, 12 నెలల వేతన బేసిక్ పే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డెప్యూటీ తహసీల్దార్ అనిల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శారద, మంజుల, స్వప్న, అఖిల, సరోజ పాల్గొన్నారు.

వ్యవసాయానికి ఉపాధిహామీని అనుసంధానం చేయాలి

రాయికల్: ఉపాధిహామీని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు మెక్కొండ రాంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయంలో కూలీలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తే కూలీల సమస్య తీరుతుందన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కోరుట్ల: పట్టణానికి చెందిన జర్నలిస్ట్ గుండేటి కిరణ్ సోమవారం గుండెపోటుతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పలువురు నాయకులు, అధికారులు మంగళవారం పరామర్శించి, మృత దేహానికి నివాళి అర్పించారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పరామర్శించిన వారిలో మున్సిపల్ చైర్మన్ అన్నం లావణ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్, కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు టీవి శేఖర్, తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

'వార్డు అభివృద్ధిపై నిర్లక్ష్యం తగదు'

కోరుట్ల రూరల్: మున్సిపల్ విలీన గ్రామం యెఖీన్‌పూర్ ఆరో వార్డుపై అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం తగదని పట్టణ బీజేపీ కార్యదర్శి ఎర్ర రాజేందర్ అన్నారు. మంగళవారం మాట్లాడుతూ వార్డులో మురికి కాలువలు లేక వర్షపునీళ్లు రోడ్డుపై ప్రవహిస్తున్నాయన్నారు. సీసీ రోడ్లు, డ్రెయినేజీలు లేక ప్రజలు నడవటానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపల్‌లో విలీనమైనప్పటి నుంచి కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు పెరిగాయి తప్ప అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. ఇప్పటికై నా వార్డు అభివృద్ధిపై దృష్టిపెట్టాలని లేకుంటే ప్రజలు బుద్ధి చెపుతారని అన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ

రాయికల్: మండలంలోని రామాజీపేటలో మంగళవారం సర్పంచ్ రమాదేవి ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ హరీశ్‌రావు, సెక్రటరీ మహేశ్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైదిక బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిగా రమేశ్‌శర్మ

రాయికల్: వాగ్దేవి వైదిక బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గంను మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మునుగోటి రమేశ్‌శర్మ, ఉపాధ్యక్షుడిగా మంగోలి రమేశ్‌శర్మ, ప్రధాన కార్యదర్శిగా చెరుకు రాజేశ్వరశర్మ, కోశాధికారిగా చెరుకు మధుసూదన్‌శర్మ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సభ్యులు మహేశ్‌శర్మ, శివశర్మ, అజయ్‌శర్మ, సతీశ్‌శర్మ, చంద్రతేజ, భరత్, సాయి, చిరంజీవి, సత్యం, సుధాకర్‌శర్మ, కొత్తపల్లి చంద్రమౌళి పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీ యూనియన్ జిల్లా అధికార ప్రతినిధిగా నర్సింహులు

కథలాపూర్: ఆర్ఎంపీ, పీఎంపీ యూనియన్ జిల్లా అధికార ప్రతినిధిగా మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన బ్యాగరి నర్సింహులు నియమితులైనట్లు ఆ సంఘం నాయకులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నర్సింహులు కథలాపూర్ మండలాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినట్లు పేర్కొన్నారు. నర్సింహులు నియామకంపై మండల ఆర్ఎంపీ, పీఎంపీలు హర్షం వ్యక్తం చేశారు.

బాధితురాలికి ఆర్థికసాయం

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామానికి చెందిన జక్కుల వసంతకు అబుదాబిలో ఉంటున్న యువకులు ఏర్పాటు చేసుకున్న అబుదాబి సహాయక బృందం సభ్యులు మంగళవారం రూ. 10 వేలు ఆర్థికసాయం అందించారు. వసంత ఏడేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి డబ్బులు లేకపోవడంతో, విషయం తెలుసుకున్న యువకులు ఆమె చికిత్స కోసం ఈ సాయం అందించారు.

శీత్లాభవాని ఉత్సవాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

సారంగాపూర్: మండలంలోని ధర్మనాయక్‌తండా లంబాడ గిరిజనులు మంగళవారం గ్రామ శివారులోని శీత్లా భవానీ ఆలయంలో ఉత్సవాలు నిర్వహించగా, వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వేర్వేరుగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గిరిజన లంబాడాలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతి, పశువులు చల్లగా ఉండాలని పూజించే శీత్లాభవాని పండగను రానున్న రోజుల్లో మరింత ఘనంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వర్షపునీటిని తొలగించిన కౌన్సిలర్

కోరుట్ల: పట్టణంలోని 21వ వార్డులో మంగళవారం కురిసిన వర్షానికి నిలిచిన నీళ్లను స్థానిక కౌన్సిలర్ అన్వర్ మున్సిపల్ సిబ్బందితో కలిసి తొలగించాడు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు అన్వర్‌ను అభినందించారు.

జగిత్యాలలో రోజంతా వర్షం

జగిత్యాల: పట్టణంలో రోజంతా వర్షం కురియడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. వర్షాలు ముఖం చాటేయడంతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలకు గత రెండు రోజులుగా చిరుజల్లులు కురుస్తుండడంతో వాతావరణం పూర్తిగా చల్లబడిపోయింది. దీంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ



నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న నారాయణ గౌడ్

కోరుట్ల రూరల్: మండలంలోని అయిలాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు మెట్‌పల్లి ఆదర్శ మోటర్స్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.సంస్థ ప్రతినిధి పడాల నారాయణ గౌడ్ నోట్ పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం తాటికొండ ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్లాపూర్: మండలంలోని చిట్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆదర్శ మోటార్స్ మేనేజర్ పడాల నారాయణగౌడ్ మంగళవారం నోట్‌బుక్స్ అందజేశారు. విద్యార్థులు పాఠశాల దశలోనే చదువుతో పాటు ఆటపాటల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కడకుంట్ల సాయికుమార్, ఎంపీటీసీ మైస లక్ష్మి, సొసైటీ చైర్మన్ నేరేళ్ల మోహన్‌రెడ్డి, హెచ్ఎం పిన్నంశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పఠన సామర్థ్యం పెంచేందుకు 'పఠనోత్సవం'

మల్లాపూర్: ప్రాథమిక దశలోనే విద్యార్థుల్లో పఠన సామర్థ్యాన్ని పెంచేందుకు 'పఠనోత్సవం' నిర్వహిస్తున్నట్లు పీఎస్ హెచ్ఎం మెల్కిమోర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిట్టాపూర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పఠనోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ప్రభుత్వం, విద్యాశాఖ ఆదేశాల మేరకు విద్యార్థులకు ప్రతి రోజు ఒక గంటపాటు పఠనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జూలై 31 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తరగతి గది తాళం ధ్వంసం

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట జెడ్పీ హైస్కూల్‌లోని ఓ తరగతి గది తాళంను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు ఉపాధ్యాయులు మంగళవారం తెలిపారు. తొమ్మిదో తరగతి విద్యార్థుల కోసం కేటాయించిన గది తాళం పగలగొట్టి అందులోని ఫర్నీచర్, పుస్తకాలను చిందరగా పడేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల ఆస్తులకు నష్టం కలిగించడం బాధాకరమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

విపక్షాల కూటమి ఏర్పాటుతో కాంగ్రెస్ సంబరాలు



బాణాసంచా కాల్చుతున్న నాయకులు

మెట్‌పల్లి: దేశంలోని విపక్ష పార్టీలు కూటమిగా ఏర్పాటు కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద మంగళవారం కాంగ్రెస్ నాయకులు బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయవాది కొమొరెడ్డి కరం మాట్లాడుతూ బీజేపీ ప్రతిపక్ష పార్టీల ఉనికిని దెబ్బతీసే విధంగా కుట్రలు చేస్తుందన్నారు. ఆ పార్టీ వ్యవహరిస్తున్న తీరు వల్ల దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో 26 పార్టీలు ఏకమై కూటమిగా ఏర్పడడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రొల హన్మండ్లు, యామ రాజయ్య, రైసుద్దీన్, దోనోజు వెంకటేశ్, పెంట ప్రణయ్ తదితరులున్నారు.